ఓమ్

శ్రీః

# పజ్జాలు

(హాస్యపద్యాలు)

* వీటిని గిలికిన వాడు *


## మార్కండేయప్రసాద్

ఆంధ్రా బ్యాంక్ విశ్రాంతాధికారి

పటేల్ నగర్ - బాపట్ల

ఆంధ్ర ప్రదేశ్ - 522101

చరవాణి:: 9440260163  8978260163


2017

# పజ్జాలు

## ఓహో! అలాగా!

ఇవి ఏమిటయ్యా? : ఏమీ తోచక, రకరకాల విషయాలపై తోచినట్లు వ్రాసిన తిక్క పద్యాలు

వీటిని వ్రాసినవాడు? : నేనే! నన్ను మార్కండేయ ప్రసాద్ అంటారు.

ఎందుకు వ్రాసినట్లు? : పైన వ్రాయలేదా ! ఏమీ తోచక అని!

ఎన్ని పద్యాలేమిటి? : అటు ఇటుగా ఒక నూరు. అంటే శతకం.

ఏమైన విశిష్టతా? : వాడుక తెలుగూ ఇంగ్లీషూ కలిపికొట్టిన పిచ్చి భాషలో ఉంటాయి ఇవి.

వీటిని చదివేవాడు? : హాస్యప్రియుడు గాని, పనేమీ లేనివాడు గాని.

మరి, వీటి ఉపయోగం?: నాకైతే, ఏమీ కనిపించదు.

ఈ చెత్త పజ్జాలకు కృతిపతి? : నా మేనల్లుడు చిరంజీవి శ్రీకర శర్మ.

అంత ఏరి కోరి, ఎందుకు ఇచ్చినట్లు? : వాడికైతే ఇందులో ఏముందో అర్థం కాదని!

ఇది ఎక్కడ ఉంటుంది?: www.vyshnavikrishnamemorial.in లో

అక్కడ ఇంకేమన్నా ఉంటాయా ? : నా ఇతరపుస్తకాలు కూడా.

# అంకితం

ఈ పుస్తకానికీ  నాకూ కూడ , తగిన సన్నాసి ఐన

నా మేనల్లుడు  చిరంజీవి శ్రీకరశర్మకు



దీనిని సరదాగా

**అంకితం**

చేసి పడేసాను.

తలతిక్క మార్కండేయప్రసాద్ వ్రాసి

సన్నాసి శ్రీకరశర్మకు అంకితమిచ్చిన అవక తవక పజ్జాల పుస్తకం - 2017

# పజ్జాలు

1. హై ఫీవరొచ్చి డల్లై ఆఫీసుకు సెలవు పెట్టి అతిగా టీలూ
   కాఫీలు తాగి , ఒకసా రీ ఫన్నీ ధాటు పుట్టి ఇవి గిలికేశా.

2. ఇట్టాటివి మన శ్రీశ్రీ విట్టీగా కొన్ని రాసి పెట్టాడెపుడో
   జెట్టీ పడి ఆయనతో గట్టెక్కుట మనకు కాస్త కష్టము సుమ్మీ

3. ఎల్లర్ను చూపుదారిన బోల్డుగ పోవచ్చు కొంత ముందుకు, కానీ
   ఓల్డుదని సెంటిమెంటుల కీల్డైతే గనుక కీర్తి కించుక వెలితౌ.

4. ఏ వ్యాకరణజ్ఞుడో, ఛీ! ఈ వ్యవహారప్రయోగ మేమని అంటే,
   నవ్యత అని కొట్టేద్దాం,ఈ వ్యూపాయింటె వేరు, హృదయంగమమున్,

5. ఫ్రాక్చరు దెబ్బకు బాడీ స్ట్రక్చరు చెడిపోయి ఏడ్చి చస్తూ ఉంటే,
   పిక్చరు కొస్తావా అని వాక్చతురిమ చూపువాడు వాడొక ఫ్రెండా!

6. కోబ్రాలకు విషముండును, జీబ్రాలకు చారలుండు, స్త్రీజనము ధరిం
   చే బ్రాలకు స్ట్రాప్సుండును , చేబ్రోలు పొగాకు కుండు చిక్కని ఘాటున్.

7. సగమొంట్లో ఒకతుండగ, సిగలో ఇంకొక్కదాన్ని సింగారించే
   తెగు వెందుకురా శివ! ఈ జగమంతా ఒక్క సతికె చస్తూ ఉంటే!

8. డిస్ట్రిక్టు కలెక్టరు చా లా స్ట్రిక్టుగ ఉండి కూడ లాబీల లఘం
గీ స్ట్రాటజీకి లోబడి , ఏ స్టేట్ లీడరుకొ చేయు నేదో ఫేవర్.

9. ఈ రోజుల్లో కవులకు గౌరవ ముందన్న వాడు గాడిదకొడుకో,
ఏ రౌడీయో , మంత్రో, ఏ రాజో కాక తప్ప దేమంటావోయ్?

10. సెంట్రలయిడియా చెబుతా, కంట్రోల్ గాదింటిఖర్చు, గట్టెక్కుటకై,
సెంట్రల్లో, స్టేట్ లోదో, కాంట్రాక్టిప్పించు మొకటి, కమిషన్ తీస్కో.

11. ఫంక్షనలు ప్రాబ్లమనకుము, జంక్షనులో స్కీమ్సు లిస్టు చదివావే, డి
స్టింక్షన్ వాడికి , బ్యాంక్ లోన్ శాన్క్షన్ చేయించవోయి సత్తా ఉంటే.

12. ఆల్టర్నేటివ్ లేదోయ్ ఫిల్టర్ కాఫీకి , తెలుగు పిక్చర్ లోనా
వెల్టి గనుకన్నా, జి బ్రాల్టర్ జలసంధి నీదవచ్చు సుఖంగా.

13. కర్ఫ్యూ లో తిరుగకుమీ, పెర్ఫ్యూమ్ లకు డబ్బు ఖర్చు పెట్టకు వృథగా,
ప్ర్యూర్ఫ్యూచరిస్టు వగుమీ, పర్ఫెక్షన్ కొరకు పాటుపడుమీ పనిలో.

14. బోల్డంత డబ్బులుంటే, బిల్డింగులు కట్టవచ్చు వెయ్యైన; సరే,
బిల్డింగులకప్పిస్తే, బిల్డప్పనవచ్చు, కొత్త వ్యుత్పత్తి ఇదే.

15. ఉల్ఫా గాడికిగూడా సెల్ఫోనొకటుండు నేడు జేబుకు బరువై,
ఉల్ఫాలకు, నాగా, న క్సల్ఫోర్సుకు గలుగుటేమి ఘనమా, చెపుమా!

16. ఇంగ్లీషు పిక్చరన్నా, బంగ్లా మేడపయి వీధి వైపు గదన్నా,
సన్గ్లాస్ గాగుల్సన్నా, జింగ్లింగ్ గ్లాసన్న, కోర్కె చిగురించు గదా!

17. పర్సనలు సూక్తి వినుమా, పర్సొక్కటి గట్టిగుంటె బాధేముందోయ్?
వర్సుటయిలు గావచ్చు, ని ఖార్సీ మా, టెవడు దీన్ని కాదంటాడోయ్?

18. కోర్టుల కెక్కినటకరా సర్టెనుగా సగము చచ్చు సగమే మిగులున్.
పార్టీల వెర్రి తనమె ఎలర్టు వకీళ్ళందరకును లక్షలు గూర్చున్.

19. అల్లుళ్ళు జేరి మామల ఇళ్ళెల్లా కొల్లగొట్టు టిది పాతకథే,
ఇల్లూ వాకిలి వదలుకొనల్లన మామింట జేరరా హరిహరులే!

20. హెల్మెట్టు లేకపోతే జుల్మానా యంట యిట్టి చోద్యములెన్నో,
కల్మికొరకు ప్రతివాడికి కాల్మొక్కే వాడికేమి గౌరవ ముండున్ ?

21. ఫ్యాక్షను వీరులు లేక ఎలక్షను లో శోభ లేదు, లక్షల జనముల్
వీక్షించి తరించుట కీయాక్షను సినిమాలు వస్తె యిదైదేళ్ళన్.

22. దుర్మార్గపు పాలకులని మర్మమ్ములు దూరనాడు మనలను, బుద్ధి:
కర్మానుసారిణీ యని నర్మముగా పలుకు నేత నాలుక కొయ్యా!

23. డన్నుకయిన తెలివుండును,కేన్సరుకును మందు గలుగు,కీటకములకున్
డ్యాన్సైన నేర్ప వచ్చును ,సెన్సార్ కత్తెరను పదును జేయగ వశమా?

24. చీర అనే దుండేదట,ఆరేడు గజాల పొడవు, దతివలు కట్టే
వారట, కుట్టే ఉండద, టౌరా! యని భావితరము లాశ్చర్య పడున్.

25. కాబ్జాబు కంటె రోతయు, కబ్జా కాదగని భూమి కలదంటావా?
సబ్జెక్టు మీద గ్రిప్పున కాబ్జెక్టివ్ ప్రశ్నలేమి అక్కరకొచ్చున్?
(కాప్+జాబ్=కాబ్జాబ్,cop+job)

26. ఛీఫు మినిస్టరె ఐనా, ఆఫీసులో ప్యూనె యైన, అందరినోటా
మా ఫాల్టు లేదనే కద! ఈ ఫార్సుల కంత మెపుడొ ఎవడికి తెలియున్?

27. టెర్రరిజం బాబోయని వర్రీ పడుతుంది ప్రభుత, పస చూపదుగా!
కుర్రల నెత్తురు తాగే ఎర్రని ఏకేల కెదురు ఏకేలేరా!

28. చూడ్డాని కొకేలా కనబడ్డా, కోకిలయు కాకి, స్వరమధురిమలో
గ్రేడ్డిఫరెన్సున్నది, ఇది గుడ్డిది బ్యాడనుచు చెప్పకుము రూపముచే!

29. ఎక్స్ఛేంజంటే టెలిఫో నెక్స్ఛేం, జింకొక్కటున్న, దేమంటే, స్టా
కెక్స్ఛేంజది బుల్ బేర్లకు సెక్స్ఛేంజికి సర్జరీ ఎసెన్షియలయ్యా!

30. పబ్లిక్ నచ్చిన కవితకు  డబ్లీ ఎన్ష్యూర్డు లైఫు, డాబ్సరి కోసం
31. పబ్లిష్ చేయాలంటే,అబ్లైజింగెడటరున్న అచ్చొతయవే.

32. పెన్నూ పేపరోటోయీ విన్నింగు మెటీరియల్, కవిత్వ రచనలో?
మన్నిక గల థింకింగే వెన్నుబలం రా, రియల్ కవిత్వరచనలో.

33. దుష్కర మని జంకిన, ఆ విష్కారము వెలుగుచూచు విధ మింకేదీ?
విష్ కలగాలే కానీ, పుష్కలముగ ప్రతిభ పుట్టి పొంగున్, పొర్లున్.

34. ఆషామాషీగా ఈ భాషా విన్యాసమొకటి భాసించిందోయ్,
దోషాలని తోసేయక పేషెంటుగ చూసి ప్లెజరు ఫీల్ కావచ్చోయ్!

35. సర్కారాఫీసులలో వర్కవ్వాలంటె పెట్టుబడి తప్పదు రా!
ఊర్కే తీరుతయా మరి కోర్కెలు, తగు ఖర్చు పెట్టుకోకుండానే?

36. ప్రాక్టీసు లేని డాక్టరు, యాక్టింగే చేతగాని యాక్టరు, సినిమా
ట్యాక్టిక్స్ తెలియని డైరెక్టరు , డ్యామ్ యూజులెస్సు క్రీచర్సు సుమీ!

37. జెశ్చర్ల కర్థమున్న్నది, క్వశ్చన్ పెపరుకు లీకు గండా లుంటాయ్!
కశ్చన గాడా లూయీా పాశ్చర్? వ్యాక్సీన్ల కతడు ప్రథముడు గదరా!

38. బర్మా టేకుకు బదులా?చర్మానికి సింథటిక్కు సబ్స్టిట్యూటా?
ఆర్మీ చేతల కెదురా?వర్మీ కంపోస్టు పడ్డ పంటకు తెగులా?

39. ఆ మధ్యన సిక్కైతే ఓ మూల్న పడుండి రాసి ఉంచా నలభై,
నా మిస్సె స్సూరెళ్తే, ఎమీ పనితోచ కిప్పు డివి రాస్తున్నా!

40. పెళ్ళా మూరెళ్తుంటే మళ్ళీ వచ్చేంత వరకు మనసొకలాగౌ,
కిళ్ళీలో సున్నం వలె పెళ్ళాం రంజింప జేయు, బెస్ట్ పెళ్ళీషరున్.

41. మోడ్రన్ డిన్నర్ లల్లో, ఓ డ్రాబ్యాకుంది, చిప్ప లుచ్చుకు తినటం.
స్క్వాడ్రన్ లీడర్లైనా బెడ్డిడెనై నపుడు గన్ను పేలుస్తారా!

42. హైద్రాబాద్ లో పెద్ద ఉపద్రవ మీ మూసి, ముక్కు బద్దలు చేయున్,
విద్రోహ శక్తులకు రసవద్రంగము భాగ్యనగరి, భ్రష్టయిపోయెన్!

43. ఇన్స్టెంటారేషన్ లో విన్స్టన్ చర్చిలుకు పెద్ద పేరుండేదోయ్!
ఐన్స్టీన్ గ్రేట్ జీనియసే; కాన్స్టిపేషన్ కు , కరక కాయే మందోయ్!

44. మార్క్ని మనకొరకు గదా ఊర్కే కూర్చ్చొనక రేడియో కనిపెట్టెన్!
వర్కేమీ లేనప్పుడు సర్కసు షో చూసి కాస్త సంతసపడుతా!

45. స్ట్రీట్లైటు కింద చదివిన గ్రేట్లింకనె అమెరికాకు ప్రెసిడెంటయ్యెన్.
అట్లా ఇప్పుడు చదివిన, స్పాట్లో ఒక దోమ కుట్టి ఛట్ మని చచ్చున్.

46. కౌన్సిలరుగ గెలిచానని కౌన్సిల్ లో సీటు కొరకు కాట్లాడొచ్చా!
మున్సిసిఫ్ గా పని చేస్తే చాన్సలరవ్వాల నేమి శాసనముందా?

47. డిస్కోథెట్లొచ్చాయట, చూస్కో ఇక వెర్రి కుర్ర శుంఠల చేష్టల్!
మాస్కో , లండన్, శాన్ ఫ్రాన్సిస్కో లకు సాటి వచ్చు నిక హైద్రాబాద్.

48. చాటింగూ, బ్రౌజింగూ, డేటింగూ, లేటునైటు డిన్నర్ లే గా,
నేటి తరానికి బ్రదు, కీపాటి దరిద్రాని, కౌర! 'ఫాస్ట ' ని పేరా?

49. మార్నింగ్ వాక్ చేస్తూ స్ట్రీట్ టర్నింగ్ లో కాలు జారి డబ్బున పడితే,
ఓర్నీ! డాక్ట ర్లొక మం తెర్నింగ్సుకు బిల్లులేసి ఏడ్పించారోయ్!

50. ఇన్ఫ్లూయెంజా కంటే స్వైన్ఫ్లూ భయ మెక్కువిపుడు, ఫ్యాట్లెస్ ఫుడ్లో
సన్ఫ్లవరాయిల్ బెస్టట, ఇన్ఫ్లేషన్ వల్ల ప్రైసె సింక్రీ జవుతాయ్!

51. ఆంధ్రాయే ఒక చిన్న శిలీంధ్రము, ముక్కలుగ దీన్ని స్ప్లిట్ చేస్తారా?
రంధ్రాన్వేషణ లెందుకు, సంద్రం లో కాకిరెట్ట చందం గాదా!

52. సెల్ఫిష్ నెస్ తో తెగబడి,గల్ఫును తగలేసి అమెరి కా నవ్వుకొనెన్,
ఉల్ఫెపు డైనా మేకను సెల్ఫింట్రెస్ట్ లేక చెంత చేర్నిస్తుందా ?

53. రెగ్జిన్ కంటే మెత్తది, జిగ్జాగ్ స్టిచ్చింగు కంటె చెత్తదికేదీ?
మ్యాగ్జిమము కంటె ఎక్కువ కెగ్జాంపుల్ చెప్పమంటె, ఏం చెప్పాలోయ్!

54. ఇన్స్ట్రక్టరు లేకుండ డి మాన్స్ట్రేషన్ చేయరాదు, మన బోట్లకు హౌస్
కన్స్ట్రక్షన్ పని కంటే కన్స్ట్రెయినింగ్ వర్కు వేరొకటికనబడదోయ్!

55. డ్వార్ఫంటే మరుగుజ్జోయ్! వార్ఫేర్ లో నేర్పు చూపు వాడే జనరల్.
సర్ఫింగు గొప్ప స్పోర్టే, టర్ఫ్ గ్రౌండ్ పై ఆటలడటం సులువు సుమీ!

56. ఇన్ఫెక్షను బహు డేంజరు, కన్ఫెక్షనరమ్ము బ్రెడ్డు, కవి ఒక దాంతో
కన్ఫైనైపోడు సుమీ! ఇన్ఫోసిస్ బ్రాండు విలువ ఎంతుంటుందో?

57. ఈ న్యూ ఇయరన్నదొక మహా న్యూ సె, న్సర్థరాత్రో, అపరాత్రో ఏ
సన్యాసో, ఫోన్లో, హ్యాపీ న్యూ ఇయరనుచు చెప్పి విసిగిస్తాడోయ్!

58. అక్బరు నీచుడు, తెలుసా? బ్యాక్బోన్  బ్రేకగుట పెద్ద బ్యాడ్ లక్ సుమ్మీ!
జ్యాక్పాక్సంటే తెలుసా?ఇక్బాల్ సారే జహాసె హృదయంగమ మోయ్!

59. ఆఫీసులలో కొందరు లోఫర్లు చెవులు కొరుకుడులో దిట్టలు రా!
ఏ ఫైలేంటో తెలియదు, సాఫీగా వాళ్ళకొచ్చి చచ్చు ప్రమోషన్స్.

60. షేక్స్పియ రింగ్లీష్ డ్రమటిస్ట్, ఎక్స్పి ర్టింపోర్టు బిజినెసే బిజినెస్సోయ్!
బ్లాక్స్పాటంటే తెలుసా? ఎక్స్పిజిం గిపుడు పెద్ద హీరోయినిజం!

61. చెడ్డీ చొక్కాతో కన బడ్డ ప్రతోళ్ళు మగపిల్లవాళ్ళని రూలా?
చూడ్డానికి చాలని చిరు  చెడ్డీ ఫ్యాషనట ! నేటి స్త్రీలకు కూడా!

62. ఓర్నీ! హైద్రాబాద్ లో కార్న డపుటకంటె కాటికాపే బెటరోయ్!
జర్నీ ముగిసే లోపల కార్నర్ క్యాషేక్సిడెంటు కనబడి తీరున్.

63. లిట్మస్ టెస్టెందు కొరకు? బ్యాట్మన్ సినిమాలు చూసి భయపడతారా?
ఎట్మాస్ఫియరన నేమి? క్రికెట్మాచ్ లో ఓడిపోని కెప్టెన్ గలడా?

64. క్యాలిక్యులేటరొక ఎక్కాలకె మంగళము పలికె గాని, మొబైల్, నెట్,
కూలంకషముగ చెరచె గదా లోకుల పలుకుతీరు తలపుల తీరున్!

65. రెంటూ, దానికి తోడు కరెంటూ, తలమీది పెంకు లేపేస్తుంటే,
ఇంటిల్లిపాది రెష్టారెంటంటే గుండె పగిలి రెండై పోదా!

66. కూరా, పప్పూ, పచ్చడి కారప్పొడి మెంతిమజ్జిగా సాంబారూ
చారూ నెయ్యున్నా, గోంగూరొక్కటి లేక ముద్ద గొంతు దిగదురా!

67. రైల్లో జర్నీ చేస్తూ, పిల్లో లేదని దిగులుగ ఫీలైతే, ఓ
పిల్లిచ్చిం దైర్ పిల్లో, సెల్లడిగొక వంద కాల్సు చేసేస్కుందోయ్!

68. బాసీ జాల్వేస్ రైటను ఈ  సెంటెన్స్  మరవ కెప్పు, డిది ఫస్ట్  రూల్ రా,
బాసే పొరబడితేనో! హే! సీ దట్  ఫస్టు రూలిదే రెండో రూల్!!

69. లిప్టడుగును, బండెక్కును,సాప్టుగ,'లెట్స్ హావె బిట్టు స్నాక్స'ని నడపున్
క్యాఫ్టేరియాకు, హండ్రెడ్  ఫిఫ్టీ కట్టించు, గడుసు పిల్ల. భళారే!

70. కనిపెట్టిన వస్తువుపై కనిపెట్టినవాళ్ళ కుండు గద  పేటెంట్ రైట్స్ !
కనిపెంచిన పిల్లలపై కనిపెంచిన తల్లిదండ్రి కకటా, నో రైట్స్?

71. చాక్లెట్ తో పాపాయిని, నెక్లెస్ తో దాని తల్లినీ గెలిచావా?
వీక్లీ ట్రిప్పుల ఖర్చులతో క్లోజ్ నీ పని, మరొకడి తో అది తిరుగున్.

72. పేట్రేగుతుంది గదరా పెట్రోల్ రేట్, విజయవాడ వేడికి దీట్టై,

మెట్రోతో పెట్రోల్ ఖర్చూ, ట్రాఫిక్ బాధ గూఢ  రూఢిగ తప్పున్!

73. హీరో ఒక దెబ్బేస్తే నూరుగురు విలన్ల గుంపు నొచ్చున్, చచ్చున్,

నూరుగురు కలిసి తన్నిన, హీరో కొక వెండ్రు కూడ, దిది సినిమా స్టైల్!

74. సీట్లెక్కి జనం నెత్తిన వేట్లేసే రాజకీయ వెధవలకింకా

వోట్లేస్తే, చూస్కో మన పాట్లిక, దేశాన్ని అమ్మి పారేస్తార్రోయ్!

75. ఆయింటి కెంత దూరమొ ఈ యి, ల్లీ యింటి  కంత యే ఆ యిల్లూ!

ఈ యుక్తి నేడు చెల్లదుగా,యీ వన్ వేల గొడవగల నగరంలో!

76. యూతే దేశపు బలమది ట్రూతే, కానీ,యిదేమిటో యీ మ్యాడ్ యూత్?

ఏ తిక్క ఆటకో నా నా తిప్పలు బడును, చదువు నటకెక్కించున్!

77. జన్మెత్తిన ప్రతివాడూ సన్మానంకోస మర్రు చాస్తాఢ్రా! యీ

షన్మాత్రం నోరెత్తని మన్మోహన్ మన ప్రధాన మంత్రిగ ఉండెన్!

78. పులులూ, సింహాలూ, ఎల్గులు, కోతులు కొండముచ్చులూ, కుందేళ్ళూ,

పులుగులు, చిలువలు, నేన్నులు,కలిసుండే అడవి చూడ గలమా ఇకపై?

79. టీచర్ల పైన జోక్సే స్తూ చీప్ మూవీలు తీయు తొట్టిపెధవలన్
చాచొక్కటిచ్చి పిర్రల పై, చేతులు కాళ్ళు విరిచి పారేయాల్రా!

80. వేలూ లక్షలు భక్తులు క్యూలల్లో నిలిచి అలిసి గోలెడుతుంటే
ఏ లుచ్ఛాలో వీఐపీ లని పోతారు ముందు , వీళ్ళని కాల్చా!

81. స్టార్టే కాదస, లైనా ఆర్టీసీ బస్సు  నడుమ ఆగే తీరున్,
సర్టెన్ గా ప్రైవేట్  ట్రాన్స్పోర్టే బెటరోయి, టైమ్ కు పోవాలంటే!

82. వాడిని వీడూ, వీడిని వాడూ చెడదిట్టుకొనుచు వాగుట మినహా,
ఈ డబ్బా పా ర్టీ లే నాడైనా ప్రజల వేదనలు తీర్చాయా!

83. ఒకనాటి నటీ మణులకు వెకిలితనం లేదు, సభ్యవేషమె ఉండెన్,
ఇక నేటి నటికి, బెత్తెడు బికినీ యే పెద్ద డ్రెస్సు , పింజరి ముండల్.

84. ఏనాటికైన, నిలచే త్రాణ గలుగు మధురగాథ రామాయణమున్
మానవ జాతికి యిచ్చెను కానుక, వాల్మీకి కంటె ఘనుడింకెవడోయ్!

85. ఉద్భవమూ, నాశనమూ, సద్భావం గలుగు సృష్టి సాగే దాకా,
అద్భుతతమ మనదగు భగవద్భక్తుడు వ్యాసుని కృతి భారత ముండున్.

86. అంతా తెలిసుండీ, నా కేం తెలుసని నంగనాచి  కే గురువయ్యే
టంతటి వినయంతో దీర్ఘం తీసే కాళిదాసు గడుసు ఘటం రా!

87. మోతెక్కిన రాతలతో ఖ్యాతిని పొందారు పెక్కు కవు లాంధ్రులలో,
ఏ తీరున నైన సరే, పోతనయే  బెస్టు  తెలుగు పోయెట్ సుమ్మీ!

88. క్యాస్టన్న మాట అనుటె వ రస్టని కూస్తాడు గాని, బ్రదుకంతా ఆ
క్యాస్టును చూపే అడుగు మినిస్టరుగిరి, వీడికంటె నీచుడు గలడా!

89. కందా లేనా అన్నీ, కందాలకు మేము సాటి గామా అంటూ,
చిందులు వేసాయ్ తక్కిన ఛందస్సులు , వాటి కింత జాగా  ఇద్దాం!

90. వేదాలా, అవి పిచ్చి కూతలను ఆ పిచ్చోడు వేదాలలో
ఏదుందో కనిపెట్టలేడు, బయటోళ్ళం వాగితే దాన్ని న
మ్మే దద్దమ్మల వల్ల దేశమున కేమీ రాదురా, యిట్టి వా
ళ్ళే దౌర్భాగ్యము భారతావనికి,వీళ్ళే చీడలున్,పీడలున్. (శార్దూలము)

91. హోటల్, ప్యాంటు, కరెంటు, పార్టి, సినిమా, ఓ, టంబులెన్స్, ఫోను, గేర్,
ఏటీఎం, క్రికె,టింజ,నాయిలు, మొబై, లిన్నింగ్సు, గ్యాస్, మౌసు, కం
ప్యూటర్, ట్రాక్టరు, బ్రేకు, కేసు, బనియన్, ఫ్యూజ్, ఫిల్ము, కా
ఫీ,టీ,కంపెని,ర్యాంకు,బ్యాంకులకు,చెప్పేయ్ తెల్గు పేర్లేమిటో? (శార్దూలం)

తలతిక్క మార్కండేయప్రసాద్ వ్రాసి సన్నాసి శ్రీకరశర్మకు

92. బ్రదరూ, సిస్టరు, ఫాదరూ, మదరు, వెస్ట్రన్ స్టైలులో గుంపు గ
ట్టి దిగా, రంతటి వారి ధాటి కిచ టుండే అన్నలక్కల్ ఫరా,
రదిరా రమ్మయిు నాన్నయిున్, మనకు దూరమ్మైరి, సంబంధముల్
చెదరెన్,దిక్కిక యేదిరా,మొగము వాచెన్ పాత పిల్పుల్ వినన్(మత్తేభం)

93. ర్యాంపుల పైన సోయగము రాల్చుట స్త్రీలకు ఫ్యాషనయ్యె, నే;
డింపగు కుంకుమన్  వదలి స్టిక్కరు చుక్క మొగాన బెట్టి రీ
తంపులమారి పోకడల ధాటికి, నిక్కము ముందునాళ్ళలో
టెంపులులోని ప్రీస్టులును స్టిక్కరు దాల్తురు ఫోరుహెడ్లపై! ఉత్పలమాల)

94. పబ్లిక్ వెల్ఫేరు పేరన్, ప్రతిదినము ప్రభుత్వవ్యయాలెంత? దాంట్లో
మాబ్లీడర్  దెంత పాలో? మన ప్రతినిధులై మారులేనట్టి నేతల్
జేబ్లో వేసేది ఎంతో? చిరుత దొరలు మేసేది పోగా చివర్లో
పబ్లిక్ కోసం నిజంగా వ్యయమయిన ధనం, పాతికో వీసమో కా! (స్రగ్ధర)

95. చిన్నారుల్  చిటికెన వేలె డంత ఉన్నా,
ఫన్నీగా బయటకు తోచినా, నిజంగా
ఇన్నోసె న్సిది యని ఎంత సర్దుకొన్నా,
కన్నింగ్ నెస్ కనబడు వారి చేష్ట లందున్!             (ప్రహర్షిణి)

96. అన్స్టేబుల్ గా  ఆర్గనైజేషనుంటే,
ఇన్స్టిట్యూషన్ కెంత పేరున్న నేమౌ?
కాన్స్టిట్యూషన్  గట్టిగుంటే సరా? కా
మన్స్టాట్యూట్స్ కా మన్ను నే కావకుంటే! (శాలిని)

97. మెడిసిను చదివిస్తే మెండుగా కట్న  మంటూ,
కొడుకులకు డొనేషన్ కోటి పే చేసి చేర్చా,
భడవలు లవ పైర్స్ తో పాడు చేశారు నా ప్లాన్,
ఎడిషనలుగ నా కే  యైటు లాక్స్ పెళ్ళి ఖర్చుల్! (మాలిని)

98. పిటీఫుల్ గా కాయిన్స్ విసరు జనులన్ బెగ్గరు వలెన్,
సిటీ ట్రాఫిక్ పోలీస్ చెడపెదకు లోడ్ ట్రక్కు కొరకై,
షటిల్ బ్యాడ్ మింటన్ తో  సరియయిన ఎక్సర్సయిజు లే,
దటెంటివ్ నెస్ చాలా అవసరము  డ్రైవర్ల కెపుడున్. (శిఖరిణీ)

99. ఊర్కే టైం వేస్ట్ చేయకు, పార్కులు, సినిమాలు, పబ్ లు, పార్టీ లంటూ;
వర్కే ముఖ్యము సుమ్మీ మార్కండేయప్రసాదు మాటలు వినుమీ!

100. హాస్యంకోసమిలా రాసా,  తెలుగ్గా, ఇంగ్లీషు , కల్పుతూ,
చెప్పాలంటే నిజం, నేనూ కావ్య భాషాభిమానినే! (అనుష్టుప్పు)

101. ఈ దారి గొప్పదని యెంచి రచించ లేది,
ట్లేదైన హాస్య మనియే తలపోసి మీరా
స్వాదించ నొప్పు సుమి , సంకరమైన సాదా
సీదా పదాల సెగ జిమ్మిన హాస్యధారన్ (వసంతతిలక)

102. సండ్రీ టాపిక్స్ పై చాల్, హండ్రెడ్ పోయెమ్సు. హాస్య మతిగా చేస్తే,
చుండ్రుకు స్ట్రాంగ్ డ్రగ్సిస్తే వెండ్రుకలే ఊడినట్లు, వికటిస్తుందోయ్!

103. అమ్మయ్య! ముగిసె నా శతక; మ్మిది చదివేసి, ఆంధ్రకవులంతా మూ
కుమ్మడిగా ఎగబడి, మురిపెమ్ముగ కవిసార్వభౌమబిరుదము నీరా!

**అంకితం**

104. ఇట్లాంటి చెత్త పద్యా లెట్లంకిత మియ్య వచ్చు నెవ్వరి కైనా?
అట్లని ఊర్కుంటానా! ఎట్లాస్ట్, దొరికాడు శ్రీకరిడుగో, ఇచ్చా!

105. పైగా, మేనల్లుడు గూడా గనుకీ వరస గుదురు. డబ్బా, డుబ్బా,
ఏ గొడవ లేదు! వాడికి వాగర్థౌచిత్య చర్చ పట్టదు గూడా!

**మంగళం**

ఒక మకిలిగాడు వేరొక మకిలిన్నరగాడికి బహుమతిగా ఇచ్చే
సకలార్థశూన్యనిస్సారకవిత్వానికిదుదాహరణమై నిల్చున్.

**మార్కండేయ ప్రసాద్. బాపట్ల, 2017.**

-*-

మంచిది. మళ్ళీ కలుద్దాం!

ఇదండీ నూరు చెత్త పద్యాల సుత్తి పుస్తకం !

ఈ పజ్జాలను ఎవరైనా ఎక్కడైనా దేనికైనా వాడుకోవాలంటే గనుక

అభ్యంతరం ఏమీ లేదుగాని,

ఒకసారి 9948877785 కు  కాల్చేసి ,

అంటే, కాల్చి పారేసి కాదు – call  చేసి,

శ్రీ శ్రీకరశర్మగారికి

ఒకముక్క  చెప్పి, వాడుకొన్నట్లైతే,

వాడికి బహుసంతోషం  అనుకోండి .

-*-